# S-6-A

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

(తెలుగు మాధ్యమం)

## పార్టు - ఎ & బి

తరగతి : 6 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లోని ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్–3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60

## విభాగం - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 2 = 8 మా ॥

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

1. వివిధ రకాల మానచిత్రాలను తెలపండి.
2. మహాజనపదాలలో బలమైన రాజ్యం ఏది ?
3. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని భూస్వరూపాలు కలవు ? అవి ఏవి ?
4. నదుల వలన కలుగు ఉపయోగాలు రెండు వ్రాయండి.

## విభాగం - II

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 5 × 4 = 20 మా ॥

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

5. 'జనపదం' మరియు 'మహాజనపదాల' మధ్య గల తేడా ఏమిటి ?
6. చేతివృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందుతున్నాయి ?

P.T.O

7. క్రింది పట్టికను పరిశీలించి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.


గ్లోబుమీద రేఖలు

| | |
|---|---|
| 1. అక్షాంశాలు | ఇవి భూమికి అడ్డంగా గీచి ఉన్న ఊహారేఖలు.<br>అక్షాంశాలలో పొడవైనది భూమధ్యరేఖ.<br>ఇది గ్లోబును రెండు సమాన భాగాలుగా చేస్తుంది. |
| 2. రేఖాంశాలు | ఇవి ఒక ధృవం నుండి వేరొక ధృవాన్ని నిలువుగా కలుపుతూ ఉండే ఊహారేఖలు.<br>రెండు ముఖ్యమైన రేఖాంశాలు కలవు.<br>ఒకటి 0° గ్రీనిచ్ రేఖాంశం. మరొకటి అంతర్జాతీయ దినరేఖ. |

i) ఊహారేఖలని వేటినంటారు ?

ii) రెండు ముఖ్యమైన రేఖాంశాలు ఏవి ?

8. ఆంధ్రప్రదేశ్ పటాన్ని పరిశీలించి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.




i) ఒంగోలు నుంచి విజయనగరం వెళ్ళాలనుకుంటే ఏ దిశగా ప్రయాణం చేస్తావు ?

ii) చిత్తూరు జిల్లా ప్రకాశం జిల్లాకు ఏ దిక్కులో వుంది ?

9. ఆదిమానవులు నూలు,ఉన్ని దుస్తులు ఎందుకు ధరించలేదు ?

## విభాగం - III

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 8 = 32 మా ॥

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని వ్రాయాలి.

3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

10. A) నేడు జరుగుతున్న పురావస్తు తవ్వకాల గురించి తెలుసుకోవడాని పురావస్తు శాస్త్రవేత్తతో ముఖాముఖిపై నాలుగు ప్రశ్నలు తయారుచేయండి.

(లేదా)

B) పోలీసు, న్యాయవ్యవస్థల ప్రమేయం లేకుండా గోండు పంచాయితీలో తీర్పు చెప్పేవారు. దీనిని మీరు సమర్థిస్తారా ?

11. A) మన రాష్ట్రంలో తరచూ వరదలు వచ్చే జిల్లాల్లో కృష్ణా జిల్లా ఒకటి. నదీపరివాహక ప్రాంతాల్లో బాగా వర్షాలు పడ్డప్పుడు వరదలు వస్తాయి. వరద నీటివల్ల పెద్ద ఆనకట్టలు పూర్తిస్థాయిలో నిండిపోయినపుడు ఆ నీరును దిగువకు విడుదల చేస్తారు. దీని ఫలితంగా ఆనకట్టకు దిగువనున్న లోతట్టు గ్రామాలలోకి వరదనీరు వస్తుంది. వరద నీరు ఎంతో వినాశకారి, ఉత్పత్తిని పెంచేదిగా కూడా వుంటుంది.

ప్రశ్న : వరదల వలన కలుగు నష్టాలను, లాభాలను వ్రాయండి.

(లేదా)

B) పటాలు చాలా చిన్నవి. వాస్తవంగా ఉన్న వాటిని అదేవిధంగా చిత్రించలేం. ఉదాహరణకు స్కూలు, బస్టాండు, ఇంటిని అదేవిధంగా చూపాలంటే చాలా స్థలం కావాలి. అందువల్ల మానచిత్రాల తయారీలో చిహ్నాలను ఉపయోగిస్తాం.

ప్రశ్న : మానచిత్రాల తయారీలో 'చిహ్నాల' యొక్క ప్రాధాన్యత తెలియజేయండి.

12. క్రింది పట్టికను పరిశీలించి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

మహాజనపదాల కాలం నాటి గ్రామాలు

| వృత్తిపనివారు | తయారుచేసిన పనిముట్లు |
|---|---|
| 1. కమ్మర్లు | నాగటి కర్రులు, గొడ్డళ్ళు, కొడవళ్ళు |
| 2. కుమ్మరులు | వంటకు ఉపయోగపడే కుండలు, ధాన్యం నిలువ ఉంచే పాత్రలు |
| 3. వడ్రంగులు | బండ్లు, నాగళ్ళు, గృహసామాగ్రి |
| 4. నేత పనివారు | దుస్తులు |

1) గ్రామస్తులకు దుస్తులను ఎవరు తయారుచేసేవారు ?

2) 'వడ్రంగులు' ఏమి తయారు చేసేవారు ?

3) 'కుమ్మరి' ఏ అవసరాల కోసం పాత్రలు తయారుచేసేవాడు ?

4) పై వస్తువులు పొందినందుకు బదులుగా వ్యవసాయదారులు వృత్తిపనివాళ్ళకు ఏమి ఇచ్చి ఉండవచ్చు ?

(లేదా)

B) కింది పేరా చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

వివిధ రకాల సమాజాలను తెగలుగా పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో చెంచులు, కొండరెడ్లు, గోండ్లు, కోయలు, యానాదులు, సవరలు మొదలయిన గిరిజన సమాజాలున్నాయి. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ఉండే తెగలు ప్రధానంగా అడవులలో జీవనం కొనసాగిస్తున్నారు. సహజ వనరులైన అడవి భూమి, నీరు, పశుసంపద వంటి వాటిని ఆ తెగవారు ఉమ్మడి ఆస్తిగా భావిస్తారు. గిరిజనుల ప్రధాన వృత్తులు వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణ, పశువులను మేపడం, దుస్తుల తయారీ, బుట్టల తయారీ, పనిముట్ల తయారీ, ఇళ్ళు కట్టడం.

i) ఆంధ్రప్రదేశ్‌లో గల గిరిజన సమాజాలు ఏవి ?

ii) గిరిజనులు ప్రధానంగా ఎక్కడ జీవనం కొనసాగిస్తున్నారు ?

iii) వేటిని గిరిజనులు 'ఉమ్మడి ఆస్తి'గా భావిస్తారు ?


iv) గిరిజనులలో కనిపించే ప్రధాన వృత్తులేవి ?

13. మీ తరగతి గది చిత్తు చిత్రాన్ని గీయండి.

(లేదా)

ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1. అతిపెద్ద మహాసముద్రం
2. అతిపెద్ద ఖండం
3. మంచుతో కప్పబడిన ఖండం
4. గడ్డకట్టుకొని వున్న మహాసముద్రం



Regd. No. ________ **S-6-B** Marks : ________

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

(తెలుగు మాధ్యమం)

## పార్టు - బి

తరగతి : 6 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | $AS_1$ | | | | | | $AS_2$ | $AS_3$ | | $AS_4$ | $AS_5$ | | $AS_6$ | | | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 32 | | | | | | 8 | 12 | | 8 | 12 | | 8 | | | 80 | |
| ప్రశ్నల సంఖ్య | 1 | 2 | 3 | 5 | 9 | 14-31 | 11 | 7 | 12 | 10 | 8 | 13 | 4 | 6 | 32-33 | | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. సరైన జవాబులు ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును ఎదురుగా ఉన్న బ్రాకెట్టునందు గుర్తించుము.
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.
3. ప్రతి ప్రశ్నకు బ్రాకెట్టునందు 'క్యాపిటల్' లెటర్‌లో సమాధానం గుర్తించుము.
4. కొట్టివేతలకు, దిద్దుబాటు జవాబులకు మార్కులు ఇవ్వబడవు. **20 × 1 = 20**

14. = = = = మానచిత్రంలోని ఈ చిహ్నం దేనిని సూచిస్తుంది? [ ]

ఎ) రైలుమార్గం బి) మట్టిరోడ్డు సి) తారురోడ్డు డి) చెరువు

15. నీవు సూర్యునికి ఎదురుగా వుంటే, నీ వెనుకవైపు ఏ దిక్కు ఉంటుంది ? [ ]

ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు

16. గడ్డకట్టుకొని ఉన్న మహాసముద్రం [ ]

ఎ) ఆర్కిటిక్ మహాసముద్రం బి) పసిఫిక్ మహాసముద్రం

సి) హిందూ మహాసముద్రం డి) అట్లాంటిక్ మహాసముద్రం

P.T.O

17. మనం ఎప్పుడూ భూమి మీద నుంచి పడిపోం. ఎందుకంటే భూమి ఒక బలమైన ...... వలె పనిచేస్తుంది. [ ]

ఎ) వాహనం బి) బ్యాటరీ సి) అయస్కాంతం డి) ఏదీకాదు

18. ప్రకాశం బ్యారేజీని ఏ నదిపై నిర్మించారు ? [ ]

ఎ) పెన్నా బి) కృష్ణా సి) గంగానది డి) కావేరి

19. 'డెల్టా' ఆకారం [ ]

ఎ)  బి)  సి)  డి) 

20. 'పెనమకూరు' గ్రామంలో నేలలు చాలా వరకు [ ]

ఎ) ఎర్ర నేలలు బి) నల్లరేగడి నేలలు

సి) ఇసుక నేలలు డి) ఒండ్రు, నల్లరేగడి భూములు

21. ఇది వాణిజ్య పంట కాదు. [ ]

ఎ) వరి బి) చెరకు సి) పసుపు డి) పండ్లు

22. గోండు తెగలో 'పట్లా' ఒక [ ]

ఎ) పంచాయితీ సెక్రటరీ బి) గ్రామ రెవిన్యూ అధికారి

సి) గ్రామపెద్ద డి) గ్రామ సేవకుడు

23. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల గురించి అధ్యయనం చేసిన ఆంత్రోపాలజిస్టు [ ]

ఎ) చంద్రమౌళి బి) హైమన్ డార్ఫ్ సి) కొలంబస్ డి) సుందర్‌లాల్ బహుగుణ

24. కర్నూలు జిల్లాలో గల గుహలు [ ]

ఎ) ఎల్లోరా బి) అజంతా సి) బెలూమ్ డి) బొర్రా

25. మహాజనపదాల కాలంలో వ్యవసాయం చేసే భూయజమానులను ఈ విధంగా పిలిచేవారు

ఎ) గృహపతులు బి) దాసులు సి) భరుకాలు డి) ఏదీకాదు [ ]

26. 'మగధ రాజ్యం' ఈ నది రెండు వైపులా విస్తరించి వుంది. [ ]

ఎ) సింధు బి) గంగా సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

27. సాధారణంగా మన చిత్రాల తయారీలో ఉత్తర దిక్కు ఎటువైపు ఉండే విధంగా తయారుచేస్తారు? [ ]

ఎ) కిందవైపుకి బి) పై వైపుకు సి) కుడివైపుకు డి) ఎడమవైపుకు

28. అక్షాంశాలన్నింటిలో పొడవైనది [ ]

ఎ) భూమధ్యరేఖ బి) కర్కటరేఖ

సి) మకరరేఖ డి) గ్రీనిచ్

29. "వజ్జి మహాజనపద" సమావేశాలలో పాల్గొనే అవకాశం వీరికి లేదు. [ ]

ఎ) మహిళలకు బి) బానిసలకు సి) సేవకులకు డి) పై అందరికీ

30. విస్థాపన వ్యవసాయానికి మరొక పేరు [ ]

ఎ) విస్తృత వ్యవసాయం బి) సాంద్ర వ్యవసాయం

సి) పోడు వ్యవసాయం డి) నాడు

31. క్రీ.శ. 1492లో కరేబియన్ దీవులను చేరుకొన్న ఇటలీ నావికుడు [ ]

ఎ) వాస్కోడిగామా బి) కొలంబస్

సి) మాజిలాన్ డి) హెన్రీ

32. ఆదిమానవులు దీనిని కనుక్కోవడంతో వారి జీవితంలో గొప్ప మార్పు చోటుచేసుకుంది.

ఎ) రాతి పనిముట్లు బి) నిప్పు [ ]

సి) నీరు డి) ఏదీకాదు

33. 'దేశానికి వెన్నెముక' అని ఎవరిని అంటారు ? [ ]

ఎ) రైతు బి) లాయర్

సి) ఇంజినీర్ డి) డాక్టర్

--------------------